## సింగూరు ప్రాజెక్టుకు రూ.17.87 కోట్లు కేటాయింపు

**పుల్కల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లాకు తనమానికంగా నిలచిన సింగూరు ప్రజెక్టు కు తెలంగాణ ప్రభుత్వం శాసన సభలో ఇటీవల ప్రవేశళ పెట్టిన బడ్జెట్‌లో సింగూరు ప్రజెక్టు కొరకు 10.87 కోట్ల రూపాయలను కేటాయించింది. ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంతో ఈ ప్రాంత ప్రజల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. మంజూరు చేసిన నిధులతో ప్రాజెక్టు నిర్వహణతో పాటు కాలువల నిర్మాణం, మరమ్మత్తులు, తదితర అభివృద్ధి పనులు చేయాలని విధివిదానాలను సైతం ప్రకటించింది. సింగూరు ప్రాజెక్టులో మంజూరు అయిన నిధులతో పనులు పూర్తి చేస్తే సింగూరు పరిధి లోని ప్రతి ఎకరం సస్యశామలం కావడం ఖాయమని చెప్పడం అతిశయోక్తి కాదు. సింగూరు ప్రాజెక్టును తిలకించేందుకు హైద్రాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు నిత్యం వస్తూపోతూ ఉంటారు. ప్రాజెక్టు దగ్గర ఏర్పాటు చేసిన పార్కును పరిశుభ్రంగా మార్చాల్సిన అవసరం ఉంది. మంజూరైన నిధులతో పార్కును సుందరీకరణంగా చేసి పర్యాటకులను ఆకర్షించేలా చేయాలని పర్యాటకులు సూచిస్తున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిగా కిష్టయ్య

**సంగారెడ్డి మున్సిపాలిటి, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** కురుమ సంఘం జిల్లా సమావేశం శుక్రవారం సంగారెడ్డిలో నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు బురుగడ్డ పుష్ప నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యాదర్శిగా దాసుగారి కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా దాసుగారి కిషయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన భాద్యతలను శక్తివంచనలేకుండా నిర్వహిస్తానని అన్నారు.కురుమల అబివృద్ధి కోరకు అహర్నిషలు కృషి చేస్తానని అన్నారు.కురుమజాతి జాగృతి కోసం జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తానని అన్నారు.సమావేశంలో బీసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధానకార్యాదర్శి బీరయ్య యాదవ్, కురుమ సంఘం ఉపాధ్యాక్షులు తాటిపల్లి పాండు,అందోల్,జోగిపేట మున్సిపల్ చైర్మేన్ మల్లయ్య, డాక్టర్ శ్రీహరి,సంఘం నాయకులు నాగేష్,భూమయ్య,కాల్వగడ్డ మల్లయ్య, అంబరీ ఈశ్వరయ్య గోకుల్ కృష్ణప్రవీన్ కుమార్,శేఖర్,రమేష్,అంజయ్య,దశరథ్ తదితరులు పాల్గోన్నారు.



ఆఫ్ మారథాన్ స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## ఆఫ్ మారథాన్ స్థల పరిశీలన

**హుస్నాబాద్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త** ఈనెల 12వ తేదీన హుస్నాబాద్ పోలీస్‌శాఖ,రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆఫ్ మారథాన్ ప్రదేశాన్ని హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్,సిద్దిపేట స్పెషల్ బ్రాంచ్ సీఐ లేతాకుల రఘుపతిరెడ్డిలు స్థానిక ఎస్ఐలు తోట మహేష్,తాంద్ర వివేక్‌లతో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా నిర్వహించే రన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పలు సూచనలు, సలహాలు తమ సిబ్బందితో పాటు రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్,ఉపాధ్యక్షులు బొడుమల్ల సంపత్‌లకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వహించబోయో ఆఫ్ మారథాన్ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికి నేడు(శనివారం) రోజున పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్‌లో టీషర్ట్స్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో పాటు సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతరెడ్డిలు ప్రారంభించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.ఈ రన్నింగ్ విషయంలో ఏదైనా సందేహాలు ఉంటే 9959123038, 9441131761, 9701684149 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేరుస్తాం

### ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్

**సదాశివపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** శుక్రవారం నాడు బిజెపి రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబిసి సాధనకై ఢిల్లీ బయల్దేరిన వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు అక్కడ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్‌ను కలిసి తమ కుల పరిస్థితులను వివరించగా, వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులను తీసుకొని జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారం ను కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో లింగాయత్‌లు అధిక సంఖ్యలో ఉంటారని వీరి బ్రతుకులు ఇప్పటికి మారడం లేదని రాజకీయంగా గాని, ఉన్నతమైన విద్య అవలంభించిన జాబులు లేవని బాజర్లలో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం గడిపిస్తున్నారని తెలియజేశారు. దీనికి స్పందించిన చైర్మన్ తొందరలో వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్పించడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, పార్టీ రాష్ట్ర బిజెపి నాయకులు, మెదక్ పార్లమెంట్ కో-కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్, జగిత్యాల జిల్లా ఇంఛార్జ్ చంద్రశేఖర్, సంగారెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, జిల్లా జనరల్ సెక్రటరీ జగన్నాథ్, సీనియర్ నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకుకు తలకొరివి పెట్టిన తల్లి

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడికి తలకొరివి పెట్టాల్సిన స్థితి ఓ తల్లికి వచ్చింది. నవమాసాలు మోసి ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకు పెద్దయ్యాక తనను మంచిగా చూసుకుంటాడులే... తనకు తలకొరివి పెడ్తాడని అనుకుంటే.. తనే కొడుక్కి తలకొరివి పెట్టాల్సి వచ్చిందని ఆ తల్లి రోదనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.... చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన యాదగిరి,కవితలు భార్య భర్తలు. వీరు కూలిపనులు చేసుకుంటూ కుమారులిద్దరిని పోషిస్తునానరు. కోన్న సంవత్సరాల క్రితం యాదగిరి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందాడు. ఉన్న ఇద్దరు కుమారులు ప్రసాద్, లక్ష్మీనారాయణ పోషణ తల్లి కవితపై పడటంతో స్థానికంగా ఉన్న ఓ పరిశ్రమలో పని చేసుకుంటూ కుమారులను చదివిస్తుంది. పెద్ద కుమారుడు ప్రసాద్ (17) పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు సరిగ్గా వెళ్లటం లేదని తల్లి మందలించడంతో ప్రసాద్ మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చేతికి అందిన కొడుకు మృతి చెందడంతో ఆ తల్లి రోదించిన తీరు అక్కడున్నవారిని కలచి వేసింది.



కుమారునికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న తల్లి

## ప్రసూతి అయిన వెంటనే.. కేసీఆర్ కిట్ అందజేయాలి

### కలెక్టర్ రాజర్షిషా వైద్యాధికారులకు సూచన

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** ప్రసూతి అయిన వెంటనే కేసీఆర్ కిట్ అందజేసి రజిష్టర్‌లో వివరాలు నమోదు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, సేవలు వినియోగించుకునేలా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కృషి చేయాలని, సాధారణ కాన్పుల పట్ల అవగాహన కలిగించాలన్నారు. సమయానుకూలంగా శిశువులకు ఇమ్యూనైజేషన్ టీకాలు ఇప్పించాలని, గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటిండెంట్ డా. చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందునాయక్, కార్యనిర్వాహక ఇంజనీర్ రవీందర్‌రెడ్డిలతో కలిసి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, ప్రతి విభాగం వినియోగంలో ఉండాలని, అవసరమైన సిబ్బందిని మీకున్న ప్రొవిజన్ మేరకు నోటిఫికేషన్ ద్వారా అవుట్ సోర్సింగ్‌లో తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం, ఆదివారం మాత్రమే స్కానింగ్ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ రెగ్యులర్ రేడియాలజిస్ట్ ఉండేలా చూడాలని, గైనకాలజిస్ట్ డాక్టర్ కూడా స్కానింగ్ చేయడంపై అవగాహన కలిగి ఉండాలని, స్కానింగ్ తీసిన వెంటనే రోగికి రిపోర్ట్ అందజేయాలని సూచించారు. కేసీఆర్ కిట్ బఫర్ స్టాక్ ఉంచుకోవాలని, అత్యవసరమైతే తప్ప చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు రెఫర్ చేయరాదని సూచించారు. ఓపీ సేవలను మెరుగు పరిచి ప్రతి రోజు ఎక్కువ మందికి సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. మూడు లక్షల విలువ గల ఫర్నిచర్ ఇవ్వడానికి దాతలు ముందుకు వచ్చినందున వెంటనే ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. ఎక్స్‌రే, ఫీడింగ్ సెంటర్ వంటి కొన్ని విభాగాలు మూసి ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ ఆసుపత్రికి వస్తున్నానని ముందస్తుగా సమాచారమిచ్చినా పరిస్థితి ఇలా ఉందంటే ఎలా అని ప్రశ్నించి, ఈ రోజు విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలు వెంటనే అందజేయాలని డా. చంద్రశేఖర్‌ను ఆదేశించారు. ఆసుపత్రిలో పెండింగ్ పనులు ఉన్నాయా, తూప్రాన్‌లో రక్త నిధి భవనం ఆధునీకరణ, మెదక్‌లో రేడియాలజీ భవన నిర్మాణ పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఎంసీహెచ్ ఇంజనీర్ రవీందర్‌రెడ్డికి సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్, తహశీల్దార్ శ్రీనివాస్, డా. శివదయాల్ ఉన్నారు.



మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా



బస్సులో వెళ్తున్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు

## చర్చనీయాంశంగా మారిన కౌన్సిలర్ల అవిశ్వాసం

### -క్యాంపులో ఉన్న కౌన్సిలర్లు

**గజ్వేల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిపై పాలకవర్గ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సొంత నియోజకవర్గమైన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణంపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చగా మారింది. గజ్వేల్ పట్టణంలో ఎక్కడ చూసినా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చైర్మన్‌పై అవిశ్వాసం ఎందుకు పెట్టారు అనే చర్చ జరుగుతుంది. గత 70 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి సిఎం కెసిఆర్ సారధ్యంలో జరిగిందని, అలాంటప్పుడు చైర్మన్‌గా రాజమౌళిని అధిష్టానం నియమిస్తే పాలకవర్గ సభ్యులకు ఎందుకు ఇమడడంలేదని ప్రజలు అనుకుంటున్నారు. అధికారం కోసమే ఇలాంటి డ్రామాలు చేస్తున్నట్లు వాపోతున్నారు. ఏదిఏమైనప్పటికీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిపై 14 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణం జిల్లా కలెక్టర్‌కు ఇచ్చి యాదగిరిగుట్ట మీదుగా వరంగల్‌కు క్యాంపుకు తరలినట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ అవిశ్వాస తీర్మాణంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

## మున్సిపల్ చైర్మన్‌కు వ్యతిరేకం

### - బిఆర్ఎస్ పార్టీకి కాదు
### - అవిశ్వాస తీర్మాణం చేసిన కౌన్సిలర్లు



మాట్లాడుతున్న కౌన్సిలర్లు

**గజ్వేల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):** మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిపై వ్యతిరేకంగానే అవిశ్వాస తీర్మాణ పత్రం జిల్లా కలెక్టర్‌కు ఇచ్చినట్లు అవిశ్వాస తీర్మాణం చేసిన కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీను, కూరాకుల శ్రీనివాస్, బబ్బూరి రజితగౌడ్, అల్వాల బాలేష్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి తాము వ్యతిరేకం కాదని, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిపై ఉన్న వ్యతిరేకంతోనే అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని కలెక్టర్‌కు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి సమావేశంలో తమను సంప్రదించకుండానే సమావేశాలు నిర్వహించారని, మున్సిపల్‌లో ఎలాంటి పని అయినా తన దృష్టికి తీసుకురావాలని మాపై హుకుం జారీచేశారని తెలిపారు. ఒంటెద్దు పోకడగా ఉంటూ చైర్మన్ తన ఇష్టంవచ్చినట్లు పాలన కొనసాగిస్తున్నారని, కనీసం వార్డు సభ్యులను అయినా గౌరవించకుండా చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతో గజ్వేల్ అభివృద్ధి చెందిన మాట వాస్తవమేనని, కానీ వార్డుల్లో ఉన్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళినా స్పందించలేదన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్తం:** మహిళను హత్య చేసిన కేసు జహీరాబాద్ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించి జహీరాబాద్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ తోట భూపతి, ఎస్ఐ కే శ్రీకాంత్‌లు కేసు వివరాలను వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం ఆల్గోల్ ఫారెస్ట్‌లో ఓ గుర్తు తెలియని మహిళ హత్యకు గురైన విషయం పాఠకులకు విధితమే. సీసీ పుటేజ్, పోలీసుల విచారణ ఫలితంగా మహిళను భరత్‌నగర్‌కు చెందిన ఖదీర్ మియా రంజోల్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల రుక్కమ్మలు జహీరాబాద్‌లో అడ్డా కూలీలుగా పనిచేసుకుంటున్నారు. పనిలో భాగంగా గురువారం ఖదీర్ మియా పనుల కోసం రంజోల్ గ్రామానికి వెళ్లగా పని లభించకపోవడంతో తిరిగి తన ద్విచక్ర వాహనంపై తిరిగొస్తుండగా అడ్డాపై రుక్కమ్మ కానవచ్చింది. ఇరువరు కలిసి ద్విచక్ర వాహనంపై పస్తాపూర్ వైపు వస్తున్న క్రమంలో కమాన్ వద్ద బిర్యానీ, మద్యం తీసుకుని అల్గోల్ గ్రామ శివారులోని ఫారెస్ట్ ఏరియాలో మద్యం సేవించి బిర్యానిని తిన్నారు. ఈ క్రమంలో రుక్కమ్మ కూలీ డబ్బుల కోసం ఖదీర్‌ను నిలయదీయగా మద్యం మత్తులో ఉన్న ఖదీర్ రుక్కమ్మను ఆమె చీరతో మెడకు బిగించి ఊపిరాకుండా చేసి హతమార్చి పక్కనే గల కందకంలో పారేసి కర్ణాటకకు పారిపోయాడన్నారు. ఫారెస్ట్ బీట్ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ఖదీర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు పంపినట్లు సిఐ తోట భూపతి వివరించారు.



మహిళను హత్య చేసిన నిందితుడితో సిఐ,ఎస్ఐల దృశ్యం

## పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి

### ఈనెల 18 లోగా 50 శాతం లేబర్ మొబలైజేషన్ కావాలి : కలెక్టర్ డాక్టర్ శరత్




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శరత్, ప్రక్కన జిల్లా అధికారులు

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీలు, డిఎల్‌పిఓలు, నారాయణఖేడ్, పటాన్‌చెరు నియోజకవర్గాల ఎంపీఓలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రెటరీలతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద ప్రతి గ్రామంలో ఆక్టివ్ లేబర్లో 50 శాతం లేబర్‌ను మొబలైజేషన్ చేయాలని స్పష్టం చేశారు. ఎన్ఎంఎంఎస్ఆప్‌లో మొబైల్ ద్వారా లేబర్ ఫోటోస్‌తో అటెండెన్స్ అప్లోడ్ చేయాలని, సూచించారు. చేసిన పనికి సంబంధించి ప్రాపర్‌గా రికార్డు చేయాలన్నారు. అప్పుడే కూలీలకు సరైన కూలీ వస్తుందన్నారు. పై ఆర్డర్స్ జనరేట్ చేయాలని సూచించారు. ఈజీఎస్ కింద ప్రతి గ్రామపంచాయతీలలో కనీసం 20 పనులు శల్ఫ్‌లో ఉండాలన్నారు. లేబర్ పనిచేయగలిగిన పనులు గుర్తించాలన్నారు. శ్రమశక్తి సంఘాలతో చర్చించి, టెక్నికల్ అసిస్టెంట్‌తో అంచనా చేయించి ప్రతిపాదనలు పంపితే మంజూరు ఇస్తారని తెలిపారు. శ్రమశక్తి సంఘాల వారిగా పనులు గుర్తించడంలో ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఈనెల 18 లోగా 50 శాతం లేబర్ మొబలైజేశన్ కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, సెగ్రిగేషన్ జరగాలని, తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు కావాలని, తడి పొడి చెత్త అమ్మకంతో గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరాలన్నారు. వచ్చిన ఆదాయంలో పంచాయతీ కార్మికులకు అవసరమైన నూనె, సబ్బులు తదితర వస్తువులతో కిట్ ఇవ్వాలని సూచించారు. 10 సంవత్సరాలు పైబడిన అందరికీ కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు చేయించాలని, గ్రామపంచాయతీలోని అర్హులకు కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలని పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, జెడ్పిసీఈఓ ఎల్లయ్య, అదనపు పీడీలు, డిఎల్‌పిఓలు, నారాయణఖేడ్, పటాన్‌చెరు నియోజకవర్గాల లోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మాటల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్న కెసిఆర్

### ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమంలో సినీనటి కవిత

**నిజాంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజాగోస-బిజెపి భరోసా అనే నినాదంతో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ సీనియర్ నాయకురాలు, సినీనటి కవిత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్నర్ మీటింగ్‌ల ప్రధాన ఉద్దేశం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నారని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, తెలంగాణ రాష్ట్ర రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి పరిహారం ఇవ్వకుండా, బీఆర్ఎస్ పార్టీ పెట్టి పక్క రాష్ట్రాల రైతులకు 10 లక్షలు ఏ విధంగా ఇస్తారన్నారు. మాటల గారడితో ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. ఒక బ్యూటీపార్లర్‌న నడుపుకునే కల్వకుంట్ల కవితకు స్వంత విమానం ఎక్కడి నుండి వచ్చిందని ప్రశ్నించారు. మహిళల మీద అత్యాచారాలు జరిగితే ఎమ్మెల్సీ కవిత ఏనాడైనా మాట్లాడిందా అని ఆమె ప్రశ్నించారు. బతుకమ్మ పేరు చెప్పి ఏటా వేల కోట్ల రూపాయలు దండుకుంటున్నారని, తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబ పాలనపై తీవ్ర నిరాశలో ఉన్నారని ఆమె ఆరోపించారు. మెదక్ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పద్మాదేవేందర్‌రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదన్నారు. నిరుపేదలకు ఇల్లు లేని వారికి కేంద్ర ప్రభుత్వం నుండి 2,20,000 రూపాయలు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ నిధులను వాడుకోవడమే ఉందని, నిరుపేదలకు ఇల్లు కట్టించిన దాఖలాలు లేవన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఇంటింటికి తిరుగుతూ తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనపై ప్రజలకు వివరిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యావంతులు, చైతన్యవంతులు పోరాటం చేసి తెలంగాణ సాధించుకుంటే దానికి ప్రతిఫలం లేకుండా పోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బండి సంజయ్ అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు. రానున్న రోజుల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు పరిణిత, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల్‌దేవ్ మధు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకురాలు కవిత

## వైభవంగా బగళాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**శివ్వంపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో అత్యంత శక్తిపీఠంగా, పుణ్యక్షేత్రంగా నెలకొల్పిన శ్రీ బగళాముఖి అమ్మవారి శక్తిపీఠం (బాలాలయం)లో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పలువురు ప్రముఖులు, భక్తులు వేలాదిగా వచ్చి బగళాముఖి అమ్మవారిని దర్శించుకొని పునీతుల య్యారు. ప్రత్యేక పూజలకు హాజరైన ప్రముఖులకు శక్తిపీఠం ఉపాసకులు వెంటేశ్వరశర్మ, ట్రస్టు సభ్యులు హైకోర్టు న్యాయవాధి శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల ఆహ్వానం రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు అందడంతో శివ్వంపేట మండల కేంద్రం భక్తులతో కిటకిటలాడింది. సుమారు 5 వేల మంది వరకు అమ్మవారిని దర్శించుకున్నట్లు సమాచారం. భక్తులందరికీ ప్రముఖ వ్యాపారవేత్త అశోక్ కుమార్ జైన్ అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి వెంకట్‌రాజును జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త ఘనంగా సన్మానించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా, మెదక్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రాజిరెడ్డి, కాటశ్రీనివా స్‌గౌడ్, గాలి వెంకట్‌రాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మ న్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఎంపీపీ ఉపా ధ్యక్షు లు రమాకాంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, సర్పంచి రమేష్ నాయక్, నాయకులు నాయిని వేణుగోపాల్‌రెడ్డి, వంజరి కొండల్, షేక్ అలీ, గౌరీశంకర్, లక్ష్మీనర్సయ్య, ఖదీర్ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మహేష్‌గుప్త, వెంకట్‌రాజు


పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవం దృశ్యం

## ఘనంగా పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవం

**కొల్చారం, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం మహిళలు పురవీధుల గుండా బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మధు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోహన్, నర్సింలు, విద్యా కమిటీ చైర్మన్ యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల స్వయం పాలన దినోత్సవం


ఉపాధ్యాయులైన విద్యార్థులు

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):** కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శుక్రవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టు కున్నారు. డీఈవోగా సంధ్యారాణి, ఎస్ఓగా స్వరూప, సీఆర్టీలుగా అక్షయ, సుమలత, చంద్రలీల, అశ్విని, కవిత, మౌనిక, రేణుక తదితరులు వ్యవహ రించారు. ప్రత్యేకాధికారి నాగరాణి సీఆర్టీ బృందం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## గోనె మైసమ్మ జాతర ఏర్పాట్లపై గ్రామ పెద్దల సమావేశం


గోనె మైసమ్మ జాతర ఏర్పాట్లపై చర్చిస్తున్న గ్రామ పెద్దలు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని దేవతల చెరువు వద్ద వెలసిన శ్రీగోనె మైసమ్మ జాతర ఉత్సవాలను నిర్వహించేందుకు గ్రామ పెద్దలు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, నాయకులు శివ్వాగౌడ్, ల్యాండరి మల్లేశం, శంకర్‌గౌడ్‌లు సమావేశమయ్యారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే మహిషాసుర వర్ధినిగా పేరుగాంచిన శ్రీ గోనె మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు శ్రీ విఠలేశ్వర ఆలయం వద్ద సమావేశమయ్యారు. ఈ నెల 15న కుల సంఘాలు, గ్రామ పెద్దలు, యువకులతో సమావేశం నిర్వహించి గోనె మైసమ్మ జాతరను ఖరారు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కుల సంఘాల వారు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో నగేష్, కిష్టయ్య, బాల్‌రాజ్, వెంకటేశం, శంకర్ పాల్గొన్నారు.

## కళాశాలకు రూ. లక్షతో ల్యాబ్ పరికరాలను అందజేత


కళాశాలకు అందజేసిన ల్యాబ్ పరికరాలు

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** వెస్లీ కళాశాలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను లెక్చరర్ కుటుంబ సభ్యులు అందజేశారు. గతంలో జిల్లా కేంద్రంలోని వెస్లీ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన మనోహర్ పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. ఆ తరువాత గుండెపోటుతో మృతి చెందారు. లెక్చరర్‌కు భార్య శోభారాణి, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. లెక్చరర్ మనోహర్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బోధించిన కళాశాల విద్యార్థులకు లక్ష రూపాయల సైన్స్ ప్రయోగశాల పరికరాలను ప్రిన్సిపాల్ చంద్రపాల్‌కు అందజేశారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీరాములు పాల్గొన్నారు.

## టెన్త్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం విడుదల

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**


పదవతరగతి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

ప్రపంచాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు ఉందని, అందుకు శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్ అన్నారు. శుక్రవారం స్థానిక సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ప్రిన్సిపాల్, పోలీస్ కానిస్టేబుల్ మాయ రాజు చేతుల మీదుగా ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధంచేసేందుకు పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన వారిలో మండలానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రముఖ విద్యావేత్తలచే నూతన సిలబస్ ఆధారంగా రూపొందించబడిన ప్రశ్నపత్రం వంద మార్కులకు ఉంటుందన్నారు. ఏప్రిల్‌లో జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులు అందరూ సిద్ధం కావాలని, 10/10 వచ్చే విధంగా కష్టపడి చదవాలని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యల పైన విద్యార్థుల పక్షాన ఉంటూ నిరంతరం పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సంజీవ్, మండల అధ్యక్షులు మణికాంత్, ఉపాధ్యక్షులు రాజు, పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని రుద్రారం సర్పంచి మంచాల లక్ష్మణ్ అన్నారు. మండల పరిధి రుద్రారం గ్రామానికి చెందిన వెంకయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయంగా ఎల్వోసీని మంజూరు చేయించారు. శుక్ర వారం గ్రామంలోని వెంకయ్య నివాసానికి వెళ్లి సర్పంచి మంచాల లక్ష్మణ్ ఎల్వోసి చెక్కును అందించారు. ఎల్వోసి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి, జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాధవిరాజులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 100 శాతం పన్నులు వసూలు చేయాలి

### మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్


మాట్లాడుతున్న పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో 100 శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఇంటి పన్నుల వసూలుపై మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ ఉమాదేవి ఆధ్వర్యంలో అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికిగాను ఇంటి పన్నులు వసూలుకు పట్టణంలోని 6 బిల్లు వసూలు టీంలను ఏర్పాటు చేశామన్నారు. 100 శాతం పన్నులను వసూలు చేయాలని బిల్ కలెక్టర్, మరియు టీం సభ్యులకు టార్గెట్ విధించడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలనుండి వార్డులలో చేరుకొని పన్నులను వసూలు చేయాలని సూచించారు. ఇంచార్జి కమీషనర్ ఉమాదేవి మాట్లాడుతూ పన్నుల వసూలు విషయంలో అధికారులు నిర్లక్ష్యంవహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, బిల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్స్ శ్రీనివాస్, వెంకటస్వామి, ఎల్లం, కరుణాకర్, శివరాజ్, టీం సభ్యులు బల్ల శ్రీనివాస్, ప్రభాకర్, పద్మ, మనోజ్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఆలయ ట్రస్ట్ కమిటీ తదితరులు

## ముగిసిన శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

### హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులోగల లాలుతండా వద్ద నూతనంగా నిర్మించిన శ్రీరామానారాయణ క్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. మహోత్సవాల్లో భాగంగ శుక్రవారం ఆలయ ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, ధర్మకర్త పి.రాంచందర్ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు హరికృష్ణశర్మ, హరిప్రసాద్‌శర్మ మధుశ్రీశర్మ వేద మంత్రాల మధ్యన శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, ధ్వజస్తంభ ప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమాలు ట్రస్ట్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఫైడి శ్రీధర్‌గుప్త హాజరై శ్రీసీతారాచంద్రస్వామికి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు నరేశ్, రవి, బాణావత్ నరేశ్, ఆంజనేయులుగౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. తో పాటు భక్తులు ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి శ్రీనివాస్‌రెడ్డి సస్పెన్షన్

**బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పార్టీ క్రమశిక్షణ విధానాలను ఉల్లంఘించిన నేపథ్యంలో మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయులు ద్యావ శ్రీనివాస్‌రెడ్డిపై అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ నుంచి తొలిగిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా సరే పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలు నిర్వహిస్తే బేషరతుగా పార్టీ నుంచి తొలిగించడం జరుగుతుందన్నారు.

## సంపూర్ణ అంధత్వ నిర్మూలనే సిఎం కెసిఆర్ లక్ష్యం

### -ఎంపిపి లతా రమేష్‌గౌడ్

**వర్గల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):** సంపూర్ణ అంధత్వ నిర్మూలనే సిఎం కెసిఆర్ లక్ష్యమని వర్గల్ ఎంపిపి జాలిగామ లతా రమేష్‌గౌడ్, మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవగనిక నాగరాజులు పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ మండలంలోని అనంతగిరిపల్లి, అంబర్‌పేట, అవుసులోనిపల్లి గ్రామాల్లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వర్గల్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏఎన్ఎంలకు చీరలు పంపిణీ చేసి గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధతో కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మేథిని సజనిత బిక్షపతిరెడ్డి, వర్గల్ గ్రామ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, అవుసులోనిపల్లి సర్పంచ్ గుర్రాల కరుణాకర్, నాచగిరి క్షేత్ర డైరెక్టర్ పడిగె రాజు, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ హరిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సందర్శించిన బిసి సంక్షేమ అధికారి

**బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు దాచారం గ్రామంలో మండల వైద్యశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను శుక్రవారం జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి బి.సరోజన సందర్శించారు. కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై అమె సంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకు 200 మందికి పైగా కంటి చికిత్సలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ద్యావనపల్లి మంజుల, పెంటమీది శ్రీనివాస్‌గౌడ్, ఎంపిడిఓ దమ్మని రాము, ఎంపిఓ విష్ణువర్ధన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సురేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న సరోజన

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**రాయపోల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :** బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రజాహిత ఫైండేషన్ వ్యవస్థాపకులు, పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎండీ సంజు, సాకలి మురళిదాస్, జోడు రామయ్య, పట్నం మల్లయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థికసహాయం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు హైమద్ పర్వేజ్, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ జాఫర్, గ్రామ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, ఉప సర్పంచ్ రూప నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంతోష్, మండల నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, టెంకంపేట నర్సింలు, మహేష్, యాదగిరి, జగపతిరెడ్డి, దొమ్మాట యువజన నాయకులు నరా రాజేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, స్వామి, ఎల్లం, జీవన్, చిరంజివి, నారంరెడ్డి, జాంగీర్, షాదుల్, శ్రీనివాస్ చారి, అర్జున్ ఉన్నారు.

## చౌటపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం

**అక్కన్నపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండలంలోని చౌటపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎంపిపి మాలోతు లక్ష్మీబీలు నాయక్, జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాడి రైతులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో పశువులకు ఉచిత వైద్య శిబిరాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దల రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కల్వర్టు నిర్మాణానికి 15లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే...**

మండలంలోని మైసమ్మవాగు ప్రజల అవసరాన్ని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ గుర్తించి గ్రామానికి వెల్లేందుకు కల్వర్టు నిర్మాణం కోసం రూ 15లక్షలు విడుదల చేయగా ఈ నిర్మాణ పనులను ఎంపిపి మాలోతు లక్ష్మీబీలునాయక్, జడ్పిటిసి మంగశ్రీనివాస్‌లు శక్రవారం రోజున ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గద్దల రమేష్, లావణ్యకుమార్, డిఈ సదాశివరెడ్డి, డా విజయ్ భార్గవ్, ఉపసర్పంచ్ పోశెట్టితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం


స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మిరుదొడ్డి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాలన్నిన ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా సాన గణేష్, డిఈవోగా దొందడి వినయ్, ఎంఈవోగా దాకొల్ల సాయికిరణ్, ఎంఎన్ఓగా మద్దెల సాయికుమార్, సిహెచ్ఎం/సిఎన్‌గా లిఖిత్, ఉపాధ్యాయులుగా నందిని, రమ్య, హారిక, మౌనిక, శ్రీవాణి, రేవతి, వెన్నల, శివాని, నరేంద్ర, శివకుమార్, అనన్య, అశ్విని, మైథిలి, ధనుష్, సల్మాన్, తిరుపతి, వెంకటేష్, అంజలి, శివసాయి రెడ్డి, అస్మిత, క్రిష్, శ్రీకాంత్, ఆఫీస్ సబార్డినేట్లుగా దయాకర్, నిశాంత్, తేజస్విని, లత, స్వామిలు వ్యవహారించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, వెంకటనర్సింలు, శ్రీనివాస్, జ్యోతి, ఎస్ఎంసి చైర్మన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పాలమాకులలో...**

**నంగునూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహారించి తోటి విద్యార్థులకు చక్కటి విద్య బోధన చేశారు. కలెక్టర్‌గా మురిళికృష్ణ, డిఈవోగా సాయిచరణ్, తహశీల్దార్‌గా శశివర్ధన్, ఎంపిడివోగా హర్షిత్, ఎంఈవోగా హార్మోన్, ప్రధానోపాధ్యాయులుగా సందీప్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా అక్షిత, పీఈటీలుగా మనీష్, ప్రవీణ్, అటెండర్‌గా దుర్గాప్రసాద్‌లు వ్యవహారించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాములు, భూపతిరెడ్డి, యాదగిరి, ఉమాదేవి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.


స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

# కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిపేందుకే కార్నర్ సమావేశాలు



మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకే శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్రనాయకురాలు చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో శక్తికార్నర్ సమావేశం పట్టణ శాఖ కేంద్ర ఇంచార్జీ గాదాసు రాం ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న వీధి వ్యాపారులు కేంద్రం అందించిన స్ట్రీట్ వెండర్‌లోన్ సహాయంతో స్వయం ఉపాధి పొందడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ప్రస్తుతం దేశంలో ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్ ఫర్ అత్యధికంగా జరుగడం హర్షించదగ్గ విషయమన్నారు. బిజెపి పాలనలో దేశానికి ఎప్పుడూ లేని విధంగా గౌరవం దక్కిందని గుర్తుచేశారు. బేటీ బజావో, బేటి పడావో పథకం ద్వార కాన్పు అయిన మహిళలకుకు కేంద్ర ప్రభుత్వం 6వేల ఆర్థిక సహాయాన్ని, రాష్ట్రంలో మరో ఆరువేలు కలిపి సిఎం కేసీఆర్ కిట్ పేరిట 13 వేలు అందిస్తామని హామీ ఇచ్చి మూడేండ్లు గడుస్తున్నా అందిచడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో దళితులకు అందిస్తున్న దళిత బంధు పథకం అర్హులకు అందడం లేదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే అందిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రం అప్పుల కుప్పగా మరిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నారో పార్టీ, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌పాల్‌రెడ్డి, జిల్లా కోశాధికారి కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి కుమార్, పందిల్ల ఎంపిటిసి బాణాల జయలక్ష్మి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, చిరంజీవి, శ్రీనివాస్‌రెడ్డి, పృధ్వీ రాజ్, జనగామ వేణుగోపాల్‌రావు, రవీందర్, మహేష్కర్, లక్ష్మన్, కిష్టయ్య, ఆకోజు అరుణ్, నవీన్, రాజేందర్, కుమారస్వామి, ఆశాడపు శ్రీనివాస్, డా అక్కు శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'మా' ఫౌండేషన్‌కు రూ.20 వేల ఆర్థిక సహాయం

**కొల్చారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** శరీరానికి అంగ వైకల్యమని, మనసుకు కాదని, తన వివాహం సందర్భంగా మా ఫౌండేషన్ ద్వారా అంగ వైకల్యం ఉన్న పేద పిల్లలకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కొల్చారం గ్రామానికి చెందిన అల్లం బూదమ్మ. నర్సింలు దంపతుల కుమారుడు ఒక చేయి లేకున్నా అంగ వైకల్యంతో బాధపడుతూ డిగ్రీ పూర్తిచేసి స్థానిక సేఫ్ నెట్‌వర్క్ వాటర్ ప్లాంట్‌లో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం కట్నకానుకలు లేకుండానే ఓ పేదింటి మహిళ లావణ్యను వివాహం చేసుకున్నాడు. తన వివాహం సందర్భంగా మా ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్‌కు అందజేసి వివాహానికి హాజరైన ఫౌండేషన్ సభ్యులకు, విద్యార్థులకకు మర్యాదపూర్వకంగా భోజన తాంబూలాలు అందజేశారు. అనాధ విద్యార్థుల కోసం 2018లో మా ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు వినోద్ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**వెల్దుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంలా మారిందని బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్సపొందుతున్న దుర్గయ్యను పరామర్శించి, ముఖ్యమంత్రి సమాయ నిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని, లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పేదల వధువుల వివాహాలకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**మెదక్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల బీఆర్ఎస్ పార్టీ కోశాధికారి, సేవారత్న అవార్డు గ్రహీత బండారి సంతోష గంగాధర్ దంపతులు శుక్రవారం జరిగిన పేద వధువుల వివాహాలకు హాజరై పుస్తె మెట్టెలు బహుకరించడం జరిగింది. తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన శుభ, లక్ష్మణ్ దంపతుల కూతురు శ్రీలత వివాహానికి సంతోష గంగాధర్ పుస్తెమెట్టెలు బహుకరించారు. సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన సాగపురి యాదయ్య, గోనయ్య దంపతుల కూతురు వివాహానికి ఉచితంగా పుస్తెమెట్టెలు బహకరించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలకేంద్రానికి చెందిన కుంటి సావిత్రి, బాలేష్ దంపతుల కూతురు మీనా కుమారి వివాహానికి మంగలి యాదగిరి చేతుల మీదుగా పుస్తెమెట్టెలు అందజేయడం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ గ్రామానికి చెందిన కర్రె లలిత నర్సింలు దంపతుల కూతురు అర్చన వివాహానికి పుస్తె మెట్టెలు బహుకరించారు. సంతోష గంగాధర్ మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడం తమకు సంతృప్తికరంగా ఉందన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో పుస్తెలు, మెట్టెలు అందజేత

**రామాయంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రామాయంపేట మండల కాట్రియాల గ్రామంలోని పేద కుటుంబం అయినటువంటి మన్నె రమేష్ కూతురు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిల్లం శ్యామ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు గ్రామ కమిటీ అధ్యక్షులు ద్యాగల శ్యాములు తో కలిసి వధువుకు పుస్తెమట్టెలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, రాజు, రామస్వామి, సుధకర్‌రెడ్డి, మల్లయ్య, మద్ది శ్యాములు, వార్డు మెంబర్ రాజు, బాబు, చంద్రం, లింగం, కిషన్, కుమ్మరి చిన్న లింగం, కొడిపాక శ్రీనివాస్ గుప్తా, మద్ది రాములు, గౌరీ రాజుబాబు, మంగళి మల్లేశం, బయగిరి నాగరాజు, గడి నగేష్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న దళిత సంఘాల నేతలు

**రామాయంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమర ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం నాడు స్థానిక ఎస్ఐ రంజిత్‌కుమార్‌కు దళిత సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు. ఈనెల 9వ తేది నాడు హమర ప్రసాద్ అనే వ్యక్తి తన ట్విట్టర్‌లో అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత పోస్టు పెట్టాడన్నారు. ఆరోజులలో నేరు ఉండి ఉంటే గాంధీని గాడ్సే చంపినట్లు, అంబేద్కర్‌ను నేను చంపేవాన్ని అంటూ భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను దూషించి, అవమాన పరిచిన వ్యక్తిపై దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు పాతూరి రాజు, మసాయిపేట మల్లేశం, బైరం కుమార్, అనుముల రాజు, నెమలి నర్సింలు, గావు భాస్కర్, తుడుం సిద్దరాములు, గర్నాల జాన్, తుడుం పెంటయ్య, బోడ శ్రీకాంత్, మద్దూరి రాజేందర్, మాసాయిపేట ప్రవీన్, హంసరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా అధిక లాభాలు


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ఆశా కుమారి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రైతులు వరి పంటకు సేంద్రియ ఎరువులను వాడటం ద్వారా అధిక లాభాలను ఆర్జించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలోని రైతు వేదికలో చీడపీడల గురించి, ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. ఆమె మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయాలని, తద్వారా భూ సారం పెరుగుతుందన్నారు. వాతావరణ మార్పుల వల్ల పంటలకు మొగిపురుగు వ్యాధి సోకుతుందని, యాసంగీ పంటలు పూర్తి అవగానే రైతులు వరి పంటను వేయడంతో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉందన్నారు. యూరియా వాడకం అధికంగా ఉన్న పొలాల్లో ఈ వ్యాధి ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ సర్పంచి రాజిరెడ్డి, మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్, ఏఈవోలు మౌనిక, శ్యాం, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**రాయపోల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు అండగా ఉంటామని సర్పంచ్ కొండారి సంధ్యారాణిగణేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన పేద కుటుంబం తిప్పనమైన ఎల్లవ్వ కుమార్తె రేణుక వివాహానికి పుస్తెలు, మెట్టెలు వారు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అదేశాల మేరకు పుస్తే మట్టెలను అందజేసినట్లు వారు తెలిపారు. గ్రామస్తులను ఆదుకోవడమే తన లక్ష్యమని, నిరుపేద కుటుంబాలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, వార్డు మెంబర్ సుగుణ, దుర్గయ్య, ఆంజనేయులు, బిక్షపతి, బీఅర్ఎస్ గ్రామ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం, డీసీఎం ఢీ కొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామ శివారులో శుక్రవారం జరిగింది. ఎస్ఐ సుభాష్ గౌడ్ కథనం ప్రకారం... సురారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ (25) పని నిమత్తం ద్విచక్రవాహనం పై చిన్నశంకరంపేట పట్టణానికి వెళ్తున్నాడు. ఇదే క్రమంలో చిన్నశంకరంపేట పట్టణం నుండి ధర్పల్లి గ్రామానికి వెళ్తున్న డీసీఎం ఎదురెదురుగా వస్తున్న శ్రీకాంత్ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య జ్యోతి, ఐదు సంవత్సరాల లోపు కూతురు, తల్లితండ్రులు నర్సవ్వ, యాదగిరిలు ఉన్నారు. తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మహేందర్‌రెడ్డికి ఆల్‌ద బెస్ట్ చెబుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ

## మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి

**చౌటకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మహేందర్‌రెడ్డిని నియమించారు. ఉపాధ్యాక్షులుగా నియమితులైన మహేందర్‌రెడ్డిని ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చేందుకు తన వంతు కృషి సల్పుతానన్నారు. కాంగ్రెస్ పార్టీకి పుర్వ వైభవం తేవడం తథ్యమన్నారు. తనను ఉపాధ్యక్షులుగా నియమించిన పార్టీ అధిష్టానానికి, అందుకు సహకరించిన నాయకులు మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం

### సంగారెడ్డిలో వ్యక్తి, కందిలో యువకుడు

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇంటి నుంచి ఎవరికి చెప్పా పెట్టకుండా వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి చేరుకోని సంఘటన పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో చేటుచేసుకుంది. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోతిరెడ్డిపల్లిలోని విద్యానగర్ కాలనీకి చెందిన సింగూరు బస్వరాజ్ (48)కు మతిస్థితిమిత్తం అంతంత మాత్రంగా ఉంది. బస్వరాజ్ ఇంటి నుంచి వెళ్లి ఎంతకూ తిరిగి రాకపోవడంతో శుక్రవారం బస్వరాజ్ అన్న కుమార్తె సింగూరు ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. అదృశ్యమైన వ్యక్తి కానవస్తే రూరల్ ఎస్ఐ 7901148921, 8712656746కి సమాచారం అందించాలని ఎస్ఐ వివరించారు.

### కందిలో..

**కంది, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగిరాని సంఘటన మండలంలోని కోత్తాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ సిఐ, ఎస్ఐల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన పెద్ద నింగని ఉపేందర్ (30) ఎలక్ట్రీషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సంగారెడ్డిలో పని చేసేందుకు వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిన ఉపేందర్ ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో పోలీసు ఠాణాలో ఉపేందర్ తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకి కానవస్తే సంగారెడ్డి రూరల్ సిఐ 8712656719, సంగారెడ్డి రూరల్ ఎస్ఐ 8712656746లకు సమాచారం అందించాలని ఎస్సై వివరించారు.

## సర్పంచ్ కుటుంబ సభ్యులకు పరామర్శ



సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్‌రెడ్డి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని చాల్కి గ్రామ మాజీ సర్పంచ్ టి అంజమ్మ ఈ నెల 5వ తారీఖున తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ డిసిసిబి చైర్మన్ యం జైపాల్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకుని అంజమ్మ కుటుంబ సభ్యులు టి జనార్ధన్‌రెడ్డి, టి వెంకట్‌రెడ్డి, టి నర్సింహారెడ్డి, టి జీరమ్ రెడ్డి, టి చంద్రశేఖర్‌రెడ్డిలను పరామర్శించారు. అంజమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంజమ్మ హయాంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. మల్చెల్మ గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి, నాయకులు అఫ్సర్ దిల్‌దార్, శంకర్, రాజు తదితరులు ఉన్నారు.

## కల్బేమల్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని కల్బేమల్ గ్రామానికి మంజూరైన 20 లక్షల రూపాయలతో గ్రామంలో అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ మహిపాల్ శుక్రవారం పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి మంజూరైన నిధులతో గ్రామంలో మురుగుకాల్వల నిర్మాణం, సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ మహిపాల్ వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌పాటిల్, నాయకులు, ప్రజాప్రతి నిధులు శంకర్, మారుతిపాటిల్, శ్రీపత్, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై కుక్క దాడి

**పాపన్నపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** గ్రామ సింహం (కుక్క) ఓ బాలుడిపై దాడి చేసి గాయపర్చిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని ముద్దపూర్గ్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ దానయ్య సహోదరుడి కుమారుడు ఇంటి ముందు ఆడుకుంటుండగా అటుగా వచ్చిన కుక్క బాలుడిపై దాడి చేసి గాయపర్చిందన్నారు. ప్రమాదంలో బాలుడికి కంటిపై దాడి చేయడంతో గాయమయిందన్నారు. విషయాన్ని గమనించి గ్రామస్థులు కుక్కను తరిమికొట్టగా కుక్క భయబ్రాంతులతో పరుగులు తీస్తూ అటుగా ఉన్న మరో ముగ్గరు పిల్లలు నారాయణ, వివలీలతో పాటు మరో అమ్మాయిని కాటేసింది. ప్రమాదానికి గురైన చిన్నారులను ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

## అధికార భాషా అమలు కమిటీ వార్షిక సమావేశం

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

సంగారెడ్డిలోని కెనరా బ్యాంక్ ఎల్‌డిఎం కార్యాలయంలో జరిగిన పట్టణ అధికార భాషా అమలు కమిటీ అర్థవార్షిక సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థల, ఇతర కేంద్ర ప్రభుత్వం సంస్థలు పాల్గొన్నాయి. సమావేశానికి లీడ్ జిల్లా మేనేజర్ డి గోపాల్‌రెడ్డి, అధ్యక్షత వహించి సభ్యసంస్థలో ఓఎల్ అమలు తీరును సమీక్షించారు. సమీక్ష అనంతరం భారత ప్రభుత్వం ఓఎల్ విధానాన్ని తప్పకుండా అమలు చేయాలని సూచించారు. హిందీ మన అధికార భాష అని, రోజువారీ పనిలో హిందీ వాడకాన్ని పెంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కమిటీ సభ్య కార్యదర్శి రవికుమార్ సిన్హా హాజరై సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధికార భాష గరిష్టంగా వర్క్‌షాఫ్, పోటీలు, అనేక ఇతర హిందీ సొంబంధిత కార్యక్రమాలను నిర్వహించడానికి కమిటీ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. తదుపరి సమీక్ష సమావేశం 2023 ఆగస్టులో జరుగుతుందని ఆయన తెలియజేశారు.

**ఫార్ములా ఈఈ-ప్రిక్స్ కోసం పూర్తిగా సిద్ధమైన మసెరాటీ ఎంఎస్‌జీ రేసింగ్**

ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ చాంఫియన్‌షిప్‌లో పాల్గొంటున్న మొట్టమొదటి ఇటాలియన్ తయారీదారు,మసెరాటి ఇప్పుడు హైదరాబాద్‌లో రేస్ కోసం పూర్తిగా సన్నద్ధమైంది. మసెరాటీ ఎంఎస్‌జీ రేసింగ్ ఇప్పుడు ట్రాక్‌పై మసెరాటీ టీపో ఫోల్గోరీ జెన్ 3 సింగిల్ సీటర్ వాహనంతో పోటీపడనుంది. ఈ వాహనాన్ని ఎడార్డో మోర్టారా అండ్ మ్యాక్స్ మిలియన్ గుంథెర్ నడుపనున్నారు. హైదారబాద్ నగరం ఇప్పుడు సీజన్ 9 నాల్గవ రౌండ్‌కు ఆతిథ్యమిస్తుంది. హైదరాబాద్ నగరంలో మొట్టమొదటిసారిగా ఫార్ములా ఈ రేస్ నవాబుల నగరంలో ఈ నెల 11వ తేదీన జరుగనుంది.

# కంటి వెలుగు శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

జిల్లాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ వైద్య అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్యారోగ్య, పంచాయతీ, మహిళాశిశు సంక్షేమం, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కంటి వెలుగు స్క్రీనింగ్‌నకు మొబలైజేశన్ ప్రణాళికతో ప్రాపర్గా చేయాలన్నారు. కంటి వెలుగు శిబిరాలలో గ్రామీణ ప్రాంతంలో ప్రతిరోజు కనీసం 250 మందిని, పట్టణ ప్రాంతంలో 300 మందిని స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. క్వాలిటీ స్క్రీనింగ్ జరగాలన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రీడింగ్ అద్దాలు అవసరమైన వారికి వెంటనే ఇస్తున్నారని, ప్రిస్క్రిప్షన్ గ్లాసులు వచ్చాయని, ఎలాంటి జాప్యం లేకుండా ఆయా ప్రిస్క్రిప్షన్ అద్దాలు లబ్ధిదారులకు అందజేయాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. హెల్త్ ఇండికేటర్స్‌లో పర్ఫామెన్స్ ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కో-ఆర్డినేషన్తో ఆయా పారామీటర్స్‌లో పర్ఫామెన్స్ ఇంప్రూ చేసుకోవలన్నారు. అనీమియా ఉన్న గర్భిణులను గుర్తించి,



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

అనీమియా తగ్గించి సుఖ ప్రసవం జరిగే చూడాలని తెలిపారు. ప్రసవాలకు సంబంధించి ప్రాపర్‌గా అప్డేట్ చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు 85 శాతం కన్నా తక్కువ ఉండరాదని స్పష్టం చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమీక్షలో మెడికల్ ఆఫీసర్, ప్రోగ్రాం ఆఫీసర్లు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి

## కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో

**మనూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపల్లి, ఉసిరికెపల్లి గ్రామాల్లో టిపిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా 4వ రోజు రాత్రి ఆయా గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి రాహుల్ గాంధీ వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేసన్ పత్రాలను అందించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్, బిజెపి పాలనతో రాష్ట్రానికి, దేశానికి ఒనగూరింది ఏమి లేదని వాపోయారు. నియోజకవర్గాన్ని బొందల గడ్డగా మారుస్తున్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, గ్రామ సర్పంచ్ రాంచెందర్, ఎంపిటిసి సభ్యులు దొండి పాటిల్, నాయకులు, ప్రజాప్రతినిధులు భూమయ్య, న్యాయవాది సంగన్న, మాషుపటేల్, నర్సింలు, షఫీయోద్దిన్, మోయిజ్ పటేల్, షాలి హుస్సేన్, అన్వర్ , అంజమ్మ, ఫెరోజ్ పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి

**సదాశివపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారి దేవాలయ 14వ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నామని ఆ దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు. శనివారం నుండి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయ వార్షికోత్సవం ప్రారంభం అవుతుందన్నారు. ఇందులో భాగంగా దేవాలయంలోకి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారికి గురువందనం, గణపతిపూజ, పుణ్యవచనం, రుత్విక్ వరుణం, ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, అభిషేకము, అగ్ని ప్రతిష్ట, గణపతిరుద్ర, చండీహోమం, బలి, పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం రథోత్సవం ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దేవాలయ కమిటి సభ్యులు కోరారు.

## ఘన సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండలంలోని తంగడపల్లి శ్రీ కోటి బిల్వలింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర స్వామి ఆశ్రమానికి విచ్చేసిన శ్రీమత్ జగద్గురు 1008 కాశీ జ్ఞానపీఠ సింహాసన నాధీశ్వర శ్రీశ్రీశ్రీ డాక్టర్ మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య మహాస్వాముల వారికి సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ డాక్టర్ మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య మహాస్వాముల వారు ఆయనను ఆశీర్వదించారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వివిధ పాఠశాలలను శుక్రవారం జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అకస్మికంగా సందర్శించారు. రామునిపట్ల, ఇబ్రహీంనగర్, మేడిపల్లి, అనంతసాగర్, చెర్లఅంకిరెడ్డిపల్లి, మల్లారం గ్రామాల్లోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను అయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పదో తరగతి ఫలితాల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలకు మంత్రి హరీష్‌రావు రూ.25 వేల నగదు అందిస్తారని గుర్తు చేశారు. 10/10 గ్రేడ్ సాధించిన విద్యార్థులకు రూ.10 వేల నగదు అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించే సమయం లో స్నాక్స్ అందించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని అయన పరిశీలించారు. కార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీ తిరుపతి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి



కలశాలలోని నీటితో శివునికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

## శివనామ స్మరణలోనే విముక్తి

### సంగమేశ్వరాలయ వార్షికోత్సవంలో పూజారి మోహన్‌రావు

**సదాశివపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

ప్రస్తుత తరుణంలో శివనామ స్మరణలోనే భుక్తితో పాటు విముక్తి లభిస్తుందని ఆలయ పూజారి మోహన్‌రావు అన్నారు. శుక్రవారం శ్రీ సంగమేశ్వరాలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటి భక్త బృందం, మహిళా విభాగం అధ్వర్యంలో కళశాల ఊరేగింపు డప్పు వాయిద్యాలు, శివస్వాముల శివ నామ కీర్తనలతో పురవీధుల మీదుగా ఆలయం చేరుకొని కలశాల నీటితో శివలింగానికి అభిషేకం చేశారు. అనంతరం హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులందరికి తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భం గా ఆలయ పూజారులు మోహన్‌రావు, నారాయణరావులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధైవ మార్గంలో నడుచుకోవాలన్నారు. ధైవచింతనలోని మనశ్శాంతి లభిస్తుందని పార్వతీ పరమేశ్వరుని కృపతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకుంటున్నామన్నారు. ఈ ధార్మిక కార్యక్రమం లో ఆలయ కమిటి భక్త బృందం, కౌన్సిలర్ ఆకుల శివకుమార్, మారెపల్లి చిన్న, శివకుమార్, మల్లికార్జున్, పూర్ణచందర్, వీరప్రతాప్, పిల్లోడి రాచన్న గురుస్వామి, సుధాకర్‌స్వామి, సంగమేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యం, మణికంఠ, మహిళ విభాగం లీలావతి, నాగశైలజ, లక్ష్మి, విజయలక్ష్మి, అన్నపూర్ణ, ఆకుల మంజుల, స్వప్న, భక్తబృందం పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



విజయం సాధించిన వారికి బహుమతులను అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మన బీన్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది ఎం.ఎ ముఖీమ్ సౌజన్యం తో మున్సిపల్ కౌన్సిలర్ ఇలియాస్ షరీఫ్ అధ్వర్యంలో క్రికెట్ టౌర్నమెంట్ ఫైనల్‌లో ఎస్ఎల్‌టిటి విన్నర్‌గా ఆఫ్రీది సిసి రన్నర్‌గా విజయం సాధించాయి. విన్నర్ టీమ్‌కు 50వేల రూపాయలతో పాటు ట్రోపిని అందజేశారు. రన్నర్ టీమ్‌కు 30వేల రూపాయలతో పాటు రన్నర్ ట్రోపి అందజేశారు. ఇందులో 15రోజుల పాటు 40 టీమ్‌లతో ఈ టౌర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది ఎం.ఎ ముఖీమ్ మాట్లాడుతూ టౌర్నమెంట్ అనగానే క్రికెట్ ప్లేయర్లను వేరే వేరే ప్రాంతాల నుండి తీసుకువచ్చి అడిపించడం జరుగు తుందన్నారు. కాని ఈ టౌర్నమెంట్‌లో కేవలం సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన ప్లేయర్లను మాత్రమే వారి ద్వారానే ఈ పోటీలో తీసుకురావడం జరుగుతుందన్నా రు. ఈ విధంగా చేయడం ద్వారా మన సంగారెడ్డి నియోజకవర్గం ప్రాంతానికి సంబంధించిన ప్లేయర్లను ఈ విధంగా చేయడం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఉస్మాన్ మాజీ కౌన్సిలర్, ఎజాజ్, సత్తయ్యయాదవ్, వెంకటేశం, మునిపల్లి రమేష్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు బిజెపిలో సముచిత స్థానం

### బిజెపి రాష్ట్ర నాయకుడు అశ్వద్ధామరెడ్డి

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

ప్రతి కార్యకర్తకు బిజెపి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకుడు అశ్వద్ధామరెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి బిజెపి కార్యకర్త నాయకులు బూత్ స్థాయిలో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మీ అందరికి అండదండగా మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటారని ఆయన సూచించారు. శుక్రవారం భారతీయ జాతీయ పార్టీ పటాన్‌చెరు మండల శక్తి కేంద్ర ఇంఛార్జ్ నారాయణదాస్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ గ్రామంలో ప్రజా గోసా, బిజెపి భరోసా పేరిట స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వద్ధామరెడ్డి హాజరై, మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రజా గోసా, బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10వ తారీఖు నుండి 25వ తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల శక్తికేంద్రాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని మొండిపడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అబద్దాలు చెప్పడంలో దిట్ట అని విమర్శించారు. తెలంగాణలో బిజెపి అధికారులోకి వస్తే అభివృద్ధితో పాటు, బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి భూత్‌లో ఈ మీటింగ్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం మెండి వైఖరి ప్రజల్లోకి తీసుకెళ్ళానున్నట్లు తెలిపారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కో-ఆర్డినేటర్ గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లతో సిఎం కెసిఆర్ ఖేల్ ఖతం అవడం ఖాయమని అన్నారు.

### జెఈఈ మెయిన్స్‌కు ఆకాష్‌బైజూస్ విద్యార్థులు

కరీంనగర్‌లోని ఆకాష్ బైజూస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు 99 పర్సంటైల్‌కు పైగా మార్కులను జెఈఈ మెయిన్స్ పరీక్షల మొదటి సెషన్‌లో సాధించారు. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ సంస్థ నేడు వెల్లడించింది. ఈ సంవత్సరం ఇజినీరింగ్ కోసం నిర్వహించనున్న రెండు ఉమ్మడి ప్రవేశ పరీక్షలలో ఇది మొదటిది. ఈ సందర్భంగా ఆకాష్ బైజూస్ రీజనల్ డైరెక్టర్ శ్రీదీరజ్‌మిశ్రా మాట్లాడుతూ అసాధరణ ప్రతిభ కనబ రిచిన విద్యార్థులందరినీ అభినందిస్తున్నామన్నారు.



దగ్ధమైన ఇల్లు దృశ్యం

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### -రూ.3లక్షల ఆస్తి నష్టం

**పాపన్నపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** షాట్ సర్క్యూట్‌లో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని నాగ్సాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, బాధితుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన ఏల్లపూర్ ఆషయ్య గ్రామంలో జరుగుతున్న వివాహానికి కుటుంబ సహేతంగా వెళ్లగా అకస్మాత్తుగా ఇంటి నుంచి పొగలు రావడం ప్రారంభం అయింది. విషయాన్ని గమనించిన ప్రజలు కుటుంబ సభ్యులకు, అగ్ని మాపత కేంద్రాలకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పెంకుటిల్లుపైకి ఎక్కి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధం కాగా ఇంట్లో దాచుకున్న డబ్బులతో పాటు వంట సామాగ్రి, ధాన్యం బస్తాలు పూర్తిగా కాలిపోయాయి. అగ్ని ప్రమాదంలో 3లక్షల ఆస్తి కాలిబూడిదయినట్లు బాధితుడు బోరున విలపిస్తూ వివరించాడు.

## బిఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్

**జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికి గురై కోటుకుంటున్న బిఆర్ఎస్ సేత బోడ భాస్కర్‌ను శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. నియోజకవర్గంలోని న్యాల్‌కల్ గ్రామానికి చెందిన మండల జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భర్త బోడ భాస్కర్ ఈ నెల 7న జహీరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన విషయం పాఠకులు విధితమే. ప్రమాదానికి గురైన భాస్కర్ ఆస్పత్రిలో కోలుకుని జహీరాబాద్‌లోని హౌజింగ్ బోర్డులోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక వసతుల, అభివృద్ధి కల్పన సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, న్యాల్‌కల్ మండల మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్పలు భాస్కర్ నివాసానికి చేరుకుని ఆరోగ్యంపై అడగితెలుసుకున్నారు. కార్యక్రమలో బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ తన్వీర్, బీజీ సందీప్ తదితరులు ఉన్నారు.

## ఆరబిందో పరిశ్రమగేటు ముందు హమాలీల ఆందోళన

**హత్నూర జనవరి 10,ప్రభాతవార్త:**

హత్నూర గుండ్లమాచునూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆరబిందో పరిశ్రమ ఎదుట శుక్రవారం హమాలీ కార్మికులు అందోళన నిర్వహించారు. పరిశ్రమ ప్రతినిధి అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా అందోళన చేపట్టినట్లు వారు తెలిపారు. హమాలీలు గేటుముందు చేపట్టిన అందోళనకు మద్దతుగా స్థానిక ఎంపిటిసి,మాజీ వార్డు సభ్యులు,స్థానికులు పలువురు వారికి మద్దతు తెలుపుతూ,వారితో పాటు,అందోళనలో పాల్గోన్నారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష పదవికి ఇద్దరు అధ్యక్షులు

**బెజ్జంకి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** గత కొంత కాలంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కొనసాగుతున్న చింతలపల్లి సంజీవరెడ్డిపై అసమ్మతి గళంతో బుధవారం రహస్యంగా బేటీ అయిన సర్పంచ్‌లు గురువారం సర్పంచ్‌ల ఫోరం నూతన అధ్యక్షురాలిగా ద్యావనపల్లి మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో పాటు శుక్రవారం అమెను ఘనంగా సత్కరించారు. ఇదిలా ఇలా ఉండగా రాత్రికి రాత్రే అనూహ్యంగా అసమ్మతి గళంతో ఉన్న సర్పంచ్‌ల్లో కొంత మంది మిగతవారితో కలిసి శుక్రవారం మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంజీవరెడ్డినే మరోకసారి ఏకగ్రీవం చేస్తూ ఎన్నుకోవడంతో ఒకే మండలానికి ఇద్దరు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా నియమితులవడం జరిగింది. మంజుల వెంట సర్పంచ్‌లు ద్యావ రాజశ్రీ, చెట్టి లావణ్య, కరివేద విజయలక్ష్మీ, గన్నమనేని అనితరావు, కుసుంబ అంజవ్వ, జేరిపోతుల రజిత, బోయినపల్లి నర్సింగరావు, కనగండ్ల రాజేశం, కవ్వ లింగారెడ్డి, నాయకులు సీతభూమయ్య, వంకాయల నరేష్‌లు ఉండగా సంజీవరెడ్డి వెంట కవ్వ లింగారెడ్డి, తిరుపతిరెడ్డి, జెల్ల ఐలయ్య, కర్రావుల సరోజన, ఎరవెల్లి మమత, శ్రీనివాస్‌గౌడ్, టేకు తిరుపతి, నాయకులు సంపత్, స్వామి, తిరుపతిరెడ్డి, నరేష్, తిరుపతిలు ఉన్నారు. ఒకే మండలంలో సర్పంచ్‌ల విబేధాలతో ఒకే పదవికి ఇద్దరు అధ్యక్షులు ఎన్నిక కావడంతో మండలంలో మరింత చర్చనీయాంశంగా మారింది.

## 12 నుంచి దుబ్బాకలో ఇంటింటా పాదయాత్ర

### కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక

**తొగుట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

దుబ్బాక మండల కేంద్రం నుంచి ఈనెల 12న ఉదయం 10.30కి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గడపగడపకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అ పార్టీ సీనియర్ నాయకురాలు కత్తి కార్తిక తెలిపారు. శుక్రవారం అమె మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన జోడయాత్రను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగడం జరుగుతుందన్నారు. రాహుల్‌గాంధీ అదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతామన్నారు. రాష్ట్రంలో బిఅర్ఎస్ సర్కారు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపి,ఎమ్మెల్యే ఎవరో తెలియని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవం తం చేయాలన్నారు.

## విజయవంతంగా ముగిసిన కార్యశాల

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఆర్ ప్రోగామింగ్‌ను ఉపయోగించి డాష్ బోర్డ్ భవన రుజువు చేసే విద్యార్థల ప్రాజెక్టును శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో శ్రుకవారం విజయవంతంగా నిర్వహించారు. గీతం కెరీర్ గైడెనన్స్ కేంద్రంలోని యోగ్యతాభివృద్ధి విభాగం ఆర్ ప్రోగ్రామింగ్ అండ్ పైతాన్‌పై ఏర్పాటు చేసిన ఈ కార్యశాలలో, హైదరాబాద్‌లోని షిపన్ ల్యాబ్స్ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పి అంజనా నారాయణ ముఖ్య శిక్షకురాలిగా పాల్గొన్నారు. కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యశాలలో విద్యార్థులు తమ అకడామిక్ ప్రాజెక్టుల కోసం వెబ్ అప్లికేషన్ డ్యాష్ బోర్డులు, ఆర్, షైనీ, బీఎస్ 4 డ్యాష్, ప్యాకేజీలను ఉపయోగించి సోషల్ మీడియా పేజిని అభివృద్ధి చేశారు.

### విజేతలను ప్రకటించిన ఎల్జీ ఇండియా

ఎల్జీ ఇండియా తన లక్కీ మెగా కన్స్యూమర్ కంపెయిన్ విజేతలను ప్రక టించింది. లక్కీడ్రా క్యాంపెయిన్ 25వ విజేతకు సన్మానం చేసింది. విజయ్ సేల్స్ కొండాపూర్ స్టోర్ నుంచి అదృష్ట విజేత గౌరవ్ నిగమ్ రూ.2,19,990ల విలువైన ఓఎల్ఈడీ టీవీని గెలుచుకున్నా రు. ఈ సంద ర్భంగా కే.శశికిరణ్‌రావు రీజనల్ బిజినెస్ హెడ్ గురించి మాట్లాడుతూ విజేతలకు తమహృదయ పూర్వక అభినందనలని పాల్గొన్నవారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### నైకా డియోడరెంట్లు బియర్డ్ కేర్ హెయిర్ట్‌సలింగ్ శ్రేణితో విడుదల

దేశంలో ఎక్కువ మంది అభిమానించే బ్రాండ్లు అయిన నైకా కాస్మెటిక్స్ స్కిన్ ఆర్ఎక్స్ అండ్ వాంటర్‌లస్ట్ వంటి బ్రాండ్లను విడుదల చేసిన తరువాత అందం, వ్యక్తిగత సంరక్షణకు సంబంధించి భారత దేశపు అభిమాన గమ్యస్థానం నైకా ఇప్పుడు జెంటిల్‌మెన్స్ క్రూతో మరో పోర్ట్ ఫోలియో సమర్పిస్తోంది. పురుషుల కోసం వ్యక్తిగత గ్రూమింగ్ ఉత్పత్తులు ఉండటంతో పాటుగా ఇవి అత్యంత శక్తివంతమైన పదార్థాలను మిళతం చేసుకున్నాయి. ప్రకృతిలో అత్యుత్తమ ఆఫరింగ్స్ కలిగిన ఈ జెంటిల్‌మెన్స్ క్రూను ప్రతిరోజూ అవసరమైన డియోడరెంట్లు బియర్డ్ కేర్ హెయిర్‌స్టైలింగ్ శ్రేణితో విడుదల చేశారు.